ప్రజాశక్తి

బుధవారం 29 మే 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

అవార్డులు అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

విద్యాలయాల్లో

ప్రమాణాల మెరుగుకు ప్రత్యేక కృషి

ప్రతిభా అవార్డులు అందజేసిన కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యాలయాలు, వసతిగహాలలో ప్రమాణాలు మెరుగుపరిచి ఉత్తమ ఫలితాలు సాధించేలా అధికార యంత్రాంగం ప్రత్యేక దష్టి పెట్టినట్లు కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. సంక్షేమ శాఖల ఆధ్వర్యంలోని హాస్టల్లో చదువుతూ ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను, ఈ దిశగా వారిని తీర్చిదిద్ది 100 శాతం ఫలితాలు సాధించిన సంక్షేమ అధికారులను మంగళవారం స్పందన హాలులో కలెక్టర్ ప్రత్యేకంగా సన్మానించారు. అర్హులైన విద్యార్థులకు ప్రతిభ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాను విద్యారంగంలోనూ ప్రకాశవంతంగా తీర్చిదిద్దేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులకు వసతితో పాటు సురక్షితమైన వాతావరణంలో మెరుగైన విద్యాబోధన అందేలా చూస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షా ఫలితాలలో విద్యార్థులు సాధించిన విజయాలే ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రకాశం జిల్లాకు ఉన్న ప్రధాన బలం మానవ వనరులేనని తెలిపారు. వీటిని సక్రమంగా వినియోగించటం ద్వారా భవిష్యత్తులో అన్ని రంగాలలో జిల్లా ముందంజ వేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం, టీచర్లు చేస్తున్న మార్గదర్శకాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు చేరేలా విద్యార్థులు ఇప్పటినుంచే విద్యాభ్యాసంపై దృష్టి సారించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని హాస్టళ్లలోని విద్యార్థులు 89.97 శాతం ▶ 2లో

పొగాకుకు భలే గిరాకీ.!

- గరిష్ట ధర కిలోకు రూ.331
- అంతర్జాతీయంగా నిల్వలు లేకనే..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పొగాకు పంటకు అంతర్జాతీయంగా మంచి డిమాండ్ వచ్చింది. సిగరెట్ కోసం వినియోగించే ఉత్పత్తుల నిల్వలు తరిగిపోయాయి. కోవిడ్ సమయంలో కొన్ని దేశాల్లో పంట లేదు. ఫలితంగా సిగరెట్ తయారీకి అవసరమైన పొగాకు అవసరాలు పెరిగాయి. దీంతో పొగాకు పంటకు అనూహ్యంగా ధరలు పెరిగాయి. గతేడాది కంటే భారీగా ధరల్లో వ్యత్యాసం వచ్చింది. రైతులకు గిట్టుబాటు ధర వచ్చిందనే చర్చ సాగుతోంది. జనవరి నుంచి దశలవారీగా పొగాకు వేలం ప్రారంభమైంది. కొనుగోళ్లపై రైతులు ఆశలు పెట్టుకున్నారు. ప్రారంభ ధర కిలోకు రూ.230 ఇచ్చారు. వ్యాపారులు సిండికేట్‌గా మారారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రానురానూ పోటీ పెరిగింది. ప్రస్తుతం జిల్లాలోని వేలం కేంద్రాల్లో పొగాకు కిలో ధర రూ.322కు చేరింది. ఎన్‌ఎల్‌ఎస్‌లో గరిష్ట ధర రూ.331 వరకూ వెళ్లింది.

ఇప్పటివరకూ 77 మిలియన్ కిలోలు పంటను కొనుగోలు చేయగా సగటు ధర రూ.258 దక్కింది. ఇంకా పెరిగే అవకాశాలున్నాయని రైతులు భావిస్తున్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో 140 మిలియన్ కిలోలకు బోర్డు అనుమతి ఇవ్వగా ప్రకాశం రీజియన్ పరిధిలోనే 86.93 మిలియన్ కిలోలు ఉంది. అత్యధికంగా ప్రకాశం, నెల్లూరు జిల్లాలలోనే పొగాకు పండుతున్న సంగతి తెలిసిందే. మేలిమితో పాటు లోగ్రేడ్ రకాలకూ పోటీ బాగా ఉంది. ఇంకా ధరలు పెరుగుతాయని అంచనా వేస్తు న్నారు. అంతర్జాతీయంగా పొగాకు నిల్వలు తగ్గిపోయాయి. బ్రెజిల్, జింబాబ్వేలోనూ పంట తగ్గింది. మన దేశంలో కర్టాటకలోనూ పంట తగ్గింది. మన రాష్ట్రంలోనూ డిసెంబరు లో సంభవించిన తుఫాను కారణంగా పొగాకు పంట భారీగా దెబ్బతింది. అప్పటికే 30 రోజుల తోటలు పెరిగాయి. కొన్ని చోట్ల ఆకు కొట్టే దశలో వర్షాలకు భారీ నష్టం జరిగింది. ఎకరాకు కనీసం రూ.50 వేల వరకూ నష్టం వాటిల్లింది. రైతులు మళ్లీ మొక్కలు నాటి సాగు చేశారు. జనవరిలోనూ నాట్లు పడ్డాయి. అదే సమయంలో వాతావర ణం అనుకూలించక ఇక్కడా దిగుబడి తగ్గింది. ఈ కారణాల రీత్యా ఇక్కడా పంట ఆశించిన స్థాయిలో లేదు. రైతులకు పెట్టుబడులైతే భారీగా పెరిగాయి. రెండు, మూడు సార్లు నాట్లు వేశారు. తర్వాత నీటి కోసం నానా పాట్లు పడ్డారు. ఏదోరకంగా పంటను పండించారు. అనుకోని విధంగా మంచి ధరలు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పొగాకు పంటకు మంచి డిమాండ్ వచ్చిందని, అంతర్జాతీయంగా సిగరెట్ తయారీదారులకు అవసరాలు పెరిగినందునే ఇప్పుడు రైతులకు మంచి ధరలు వచ్చాయని పొగాకు బోర్డు వైస్ ఛైర్మన్ గుత్తా వాసుబాబు 'ప్రజాశక్తి'కి తెలిపారు.

ఒంగోలులో..

ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి

ఘనంగా జయంతి వేడుకలు

3లో

ఉపాధ్యాయుడి ఇంటిపై

పెట్రోల్ బాంబుతో దాడి

- గేట్లు తగిలి బయటే పేలిన వైనం..
- ప్రమాదం నుంచి బయటపడ్డ కుటుంబం
- బాధిత టీచర్ గతంలో టిడిపి సర్పంచ్..

ఘటన వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి-వెలిగండ్ల

ఉపాధ్యాయుని ఇంటిపై పెట్రోల్ బాంబుతో దాడి చేసిన ఘటన మంగళవారం అర్ధరాత్రి జరిగింది. వెలిగండ్ల మండలం, పందువ పంచాయతీ పరిధిలోని జంగం నరసాయపల్లి గ్రామంలో తీట్ల నారాయణ అనే ఉపాధ్యాయుడు వారి కుటుంబసభ్యులతో ఇంటి లోపల ఆరుబయట మంచాలు వేసుకొని రోజూలాగే నిద్రపోతున్నారు. మంగళవారం అర్ధరాత్రి 2.15 నిమిషాల సమయంలో బీరు బాటిల్‌లో పెట్రోల్ పోసుకొని వాటికి గుడ్డ చుట్టి నిప్పుపెట్టి ఉపాధ్యాయుని ఇంటిలోకి విసిరారు. విసిరిన బాటిల్ గేటు దగ్గర ఉన్న పూల చెట్టుకు తగిలి కిందపడి ఒక్కసారిగా పేలి మంటలు గేటు కింద నుంచి నారాయణ నిద్రిస్తున్న మంచాల కిందకు వచ్చాయి. దీంతో ఉపాధ్యాయుడు, వారి కుటుంబసభ్యులు ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచారు. మంచాల కింద మంటలు రావడం చూసి భయభ్రాంతులకు గురయ్యారు. పక్కనే ఉన్న బకెట్‌లో ఉన్న నీటిని మంటలపై చల్లారు. అయితే బయట మంటలు పెద్దఎత్తున లేచాయి. వారు బయటకు వచ్చి చూడగా పక్కనే మరో రెండు బాటిళ్లలో పెట్రోల్ పోసి.. గుడ్డలు చుట్టి ఉండటం గమనించారు. అటుగా చూడటంతో కొందరు పరిగెత్తడం ▶ 2లో

దుండగులు విసిరేసిన పెట్రోల్ సీసా

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ముఖేష్ కుమార్ మీనా

పటిష్టమైన భద్రత మధ్య

లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పటిష్టమైన భద్రత మధ్య ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా చెప్పారు. ఎన్నికలు ముగిసిన అనంతరం జిల్లాకు వచ్చిన ఆయన బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను మంగళవారం ఆయన పరిశీలించారు. ఆరు నియోజకవర్గాల స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటుచేసిన మూడంచెల భద్రతను పరిశీలించారు. ఈసీఐ నిబంధనల మేరకు కౌంటింగ్ హాల్స్ లో భద్రత, బ్యారికేడ్ల ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్స్ వద్దకు అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు వెళ్లడానికి వేర్వేరు మార్గాలను ఆయన నిశితంగా పరిశీలించారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ▶ 2లో

ఉపాధ్యాయుడి ఇంటిపై
పెట్రోల్ బాంబుపై దాడి

(మొదటిపేజీ తరువాయి)

చూసినట్లు ఉపాధ్యాయుడు నారాయణ తెలిపారు. తమకు గ్రామంలో ఎవరితోనూ శత్రుత్వం లేదని, తాము అందరితో కలివిడిగా ఉంటామని, మరి ఎవరు చేశారో అంతు పట్టడం లేదని ఉపాధ్యాయుడు తెలిపాడు. ఈ బాటిళ్లు వారిపై పడి ఉంటే భారీగా ప్రాణనష్టం జరిగేదని, త్రుటిలో పెను ప్రమాదం తప్పిందని చర్చించుకుంటున్నారు. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని ఉపాధ్యాయుని కుటుంబం భయభ్రాంతులకు గురవుతోంది. గతంలో ఉపాధ్యాయుడు తీట్ల నారాయణ 1995 నుంచి 2000 వరకు పందువ పంచాయతీ సర్పంచిగా టిడిపి తరపున గెలుపొందాడు. 2002లో టీచర్ ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం గుమ్మళ్లకర్ర ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. వారి కుటుంబసభ్యులు మాత్రం తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులుగా ఉంటున్నారు. రాజకీయంగానే ఈ దాడి జరిగిందేమోనని గ్రామస్తులు భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి డీఎస్పీ రామరాజు, పామూరు సిఐ రామానాయక్, వెలిగండ్ల ఎస్ఐ శివ, ఒంగోలు క్లూస్ టీం ఎస్ఐ రంజిత్ కుమార్ సంఘటనాస్థలానికి చేరుకొని బాటిళ్లపై ఉన్న వేలిముద్రలు సేకరించారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు డిఎస్పీ రామరాజు తెలిపారు. క్లూస్ టీమ్, సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా నిందితులను త్వరలో పట్టుకొని అరెస్ట్ చేస్తామన్నారు.

ప్రమాణాల మెరుగుకు ప్రత్యేక కృషి

(మొదటిపేజీ తరువాయి)

మంది, బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని హాస్టల్లో విద్యార్థులు 93.53 శాతం మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ పరీక్షలకు 650 మంది బిసి విద్యార్థులు హాజరు కాగా.. 108 మంది విద్యార్థులు 500 పైగా మార్కులను సాధించారన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థులు 887 మంది హాజరు కాగా 76 మంది 500 పైగా మార్పులు సాధించారన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, బిసి సంక్షేమశాఖ అధికారి అంజల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పటిష్టమైన భద్రత మధ్య
లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలి..

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, ఆర్ ఓ లతో ఆయన సమావేశమయ్యారు. స్ట్రాంగ్ రూములు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, భద్రత చర్యలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆయనకు వివరించారు. బాపట్ల జిల్లాలోని ఆరు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన గుర్తింపు కార్డు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలని ఆదేశించారు. కళాశాల ప్రవేశ ద్వారం నుంచి 100 మీటర్ల దూరంలో వాహనాలను నిలిపివేయాలని చెప్పారు. సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి అనుమతించరాదని ఆదేశించారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత కొనసాగించాలన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, ఆర్ఓలు పాల్గొన్నారు.

పొగాకు కిలో అత్యధిక ధర రూ.320

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి మంగళవారం కేవి పాలెం గ్రామ రైతులు 1,257 బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వాటిలో 1,105 బేళ్లు కొనుగోళ్లు జరిగాయి. వివిధ కారణాలతో 152 బేళ్లను తిరస్కరించారు. కిలో అత్యధిక ధర రూ.320 పలుకగా అత్యల్ప ధర రూ.205 పలికింది. సరాసరి కిలో ధర రూ.280.33 పలికింది. వేలంలో 30 కంపెనీలు పాల్గొన్నాయి. వేలాన్ని వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం రవికాంత్ నిర్వహించారు.

ఇంధన విడి విక్రయాల నిషేధంతో..
అన్నదాతలకు అవస్థలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో హింసాత్మక సంఘటనలు జరిగాయి. ఆ సందర్భంగా పోలీసులు జరిపిన తనిఖీలలో పెట్రోలు తదితర ఇంధనాలతో తయారు చేసిన బాంబులు తదితరాలు బయటపడ్డాయి. ఓట్ల లెక్కింపు సందర్భంగా కూడా హింసాత్మక సంఘటనలు జరుగుతాయని నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో అప్రమత్తమైన పోలీసు అధికారులు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ఫలితాలు ప్రకటించేంత వరకు వాహనాల్లో మాత్రమే పెట్రోలు, డీజిల్ నింపాలని విడిగా విక్రయించరాదని పెట్రోల్ బంకుల నిర్వాహకులకు నోటీసులు పంపారు. శాంతిభద్రతల పరంగా పోలీసులు తీసుకున్న నిర్ణయం అన్నదాతలకు అవస్థలు తెచ్చి పెట్టింది.

వైపాలెం నియోజకవర్గంలో..

యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ ఖరీఫ్‌లో 37 వేల హెక్టార్లలో పత్తి, కంది, మిరప, జనుము, మొక్కజొన్న, సజ్జ, ఆకుకూరలు, పొద్దుతిరుగుడు తదితర పంటలు సాగు కానున్నాయి. అందుకు అవసరమైన వేసవి దుక్కులు, నాగళ్లు, సేంద్రియ ఎరువులను పొలాలకు చేర్చడానికి ట్రాక్టర్ల వినియోగం అధికమైంది. నియోజకవర్గ వ్యాప్తంగా కేవలం వ్యవసాయ పనుల కోసమే సుమారు 500 ట్రాక్టర్లను ఉపయోగిస్తున్నారు. అత్యధిక మంది రైతులు వ్యవసాయ పనులకు బాడుగ ట్రాక్టర్లపై ఆధారపడుతున్నారు. ముందస్తు

పొలం దున్నుతున్న ట్రాక్టర్

ఒప్పందాల ప్రకారం రైతులు పొలాల వద్దనే ట్రాక్టర్ల యజమానులకు డీజిల్ అందజేయాల్సి ఉంది. దీంతో డీజిల్ కోసం రైతులు క్యాన్లతో బంకుల చుట్టూ తిరుగున్నారు. క్యాన్లలో ఇంధనం నింపడం కుదరదని సిబ్బంది చెబుతుండడంతో ప్రతిసారీ ట్రాక్టర్లను బంకుల వద్దకు తీసుకురావడం వీలుకావడం లేదని వాపోతున్నారు. పైగా అదనపు ఖర్చువుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనులు మధ్యలోనే ఆగిపోతున్నాయని చెబుతున్నారు. గతంలో గ్రామాల్లో బంకులు అందుబాటులో లేకపోవడంతో సమీప పట్టణాలు, మండల కేంద్రాలు, కూడళ్లకు వెళ్లి ద్విచక్ర వాహనాలపై అవసరమైన మేరకు డీజిల్ తెచ్చుకునేవారు. ప్రస్తుతం పోలీసు అధికారుల హెచ్చరికతో ఇబ్బందులు పడుతున్నారు.

వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో ఇబ్బందులు
పాశం వెంకటేశ్వర్లు, రైతు, కుందంపల్లి

ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో ఎక్కువగా దుక్కులు దున్నడానికి, పొలాలకు ఎరువులు చేర్చడానికి ట్రాక్టర్లను వినియోగిస్తాం. అయితే ట్రాక్టర్‌కు కావాల్సిన డీజీల్ విడిగా క్యాన్‌లలో నింపకపోవడంతో ఇబ్బందులు పడాల్సివస్తోంది. ప్రతిసారి ట్రాక్టర్‌ను పెట్రోల్ బంకుల వద్దకు తీసుకెళ్లి డీజిల్ నింపుకోవడం ఇబ్బందిగా మారుతోంది. గతంలో ఈ పరిస్థితి ఎప్పుడూ లేదు.

వెసులుబాటు కల్పించాలి
దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి

ఇది వేసవి దుక్కులకు అనువైన సమయం. ఒప్పందాల ప్రకారం పొలం వద్దనే డీజిల్ అందజేయాలి. ప్రతిసారి ట్రాక్టర్లను బంకు వద్దకు తీసుకువెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాం. వెసులుబాటు కల్పించాలి. ఇంధన విడివిక్రయాల నిషేధం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది.

బడి బయట పిల్లల కోసం సర్వే

ప్రజాశక్తి-రాచర్ల

బడి బయట పిల్లలను గుర్తిస్తున్న ఎంఈఓ గిరిధర్ శర్మ

జిల్లా సర్వ శిక్ష అభియాన్ ఆదేశాల మేరకు రాచర్ల మండలంలో బడిలో నమోదు కాని, బడిలో లేని 26 మంది వికలాంగ బడి ఈడు పిల్లలను గుర్తించినట్లు రాచర్ల మండల విద్యాశాఖ అధికారి వి గిరిధర శర్మ తెలిపారు. అందులో 16 మంది వివరాలు గూగుల్ ఆన్‌లైన్ ఫారం నమోదు చేశామన్నారు. మే ఒకటో తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఐఈఆర్పిల ద్వారా బడి బయట పిల్లల కోసం సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో మానసిక, శారీరక వినికిడి లోపం గల వికలాంగ పిల్లలను గుర్తిస్తున్నామని అన్నారు. గుర్తించిన పిల్లల్లో ఒకరిని కేజీబీవీలో చేర్పించినట్లు తెలిపారు. ఈ సర్వేలో ఐఇఆర్పీలు ఎస్‌కె మహబూబ్‌బాషా, బి రంగస్వామి విధులు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు.

గంజాయి మాఫియాని అరికట్టాలి: ఎంపిజె

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మాట్లాడుతున్న ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్తు పదార్థాలు విచ్చలవిడిగా వాడకం పెరిగిందని ముఖ్యంగా రాష్ట్రంలో గంజాయి మాఫియా పెచ్చరిల్లిపోయిందని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్ అన్నారు. గత నాలుగేళ్లలో దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఇరవై మూడు లక్షల కిలోల గంజాయి పట్టుబడిదంటే.. పట్టుబడనిది ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చని పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో పట్టుబడిన 70 శాతం గంజాయి మన రాష్ట్రం నుంచి సరఫరా కావడం, ఇందులో ఎపి మొదటి స్థానంలో ఉండటం విచారకరమని అన్నారు. ఈ స్మగ్లింగ్ కోట్లు కురిపిస్తుండటంతో గంజాయి మాఫియాకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని అన్నారు. విద్యార్థులు, యువతే లక్ష్యంగా గంజాయి మాఫియా పనిచేస్తుండటంతో రాష్ట్రంలో అరాచక శక్తులు పెచ్చరిల్లిపోయాయన్నారు. ఫలితంగా గ్యాంగ్ వార్, క్రైమ్ రోజురోజుకూ పెరిగిపోయి విద్యార్థులు, యువకుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. గంజాయి మాఫియాలో రాజకీయ ప్రమేయం కూడా ఉందని నివేదికలు తెలుపుతున్న తరుణంలో దీనికోసం కేంద్ర ప్రభుత్వం ఎన్‌సిబి ఫోర్స్‌ను రంగంలోకి దింపినా ఎటువంటి ప్రయోజనం లేకుండాపోయింది. దేశ, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మాదకద్రవ్యాలు, గంజాయి మాఫియాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపి తుదముట్టించాలని అబ్దుల్ రజాక్ డిమాండ్ చేశారు. త్వరలో సంపూర్ణ మద్య నిషేధం, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఇతర ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని తెలిపారు.

టెన్త్ బోర్డు వ్యాల్యూయేషన్‌లో అవకతవకలు

రీ వ్యాల్యూయేషన్‌లో 592 మార్కులు సాధించిన బాలిక

ప్రజాశక్తి-మార్కాపురం

బాలికతో పాఠశాల సిబ్బంది

స్థానిక శ్రీ సాయి బాలాజీ పాఠశాలలో పదో తరగతి 2024 బ్యాచ్ విద్యార్థిని సయ్యద్ అర్షియా భానుకు అన్ని సబ్జెక్టులలో సరాసరి 100, 99 మార్కులు వచ్చాయి. కానీ హిందీ సబ్జెక్టులో 100/40 మాత్రమే వచ్చాయి. రిజల్ట్ వచ్చిన వెంటనే హిందీలో వచ్చిన మార్కులు చూసిన బాలిక నివ్వెరపోయి కలత చెందింది. అన్ని సబ్జెక్టులను బాగా రాశానని, అయినా హిందీలో తక్కువ మార్కులు వచ్చిన విషయాన్ని స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ మస్తాన్‌వలి, కరస్పాండెంట్ పి ప్రకాశరావులకు తెలిపింది. వారు విద్యార్థినిని సముదాయించి రీ వ్యాల్యూయేషన్ కోసం బోర్డుకు దరఖాస్తు చేశారు. మంగళవారం రీ వ్యాల్యూయేషన్ ఫలితాలు వచ్చాయి. హిందీలో 100/96 మార్కులు వచ్చాయి. దీంతో మొత్తం 600/592గా మార్కాపురం పట్టణంలో రెండో ర్యాంక్ సాధించింది. బాలికను పాఠశాలవారు అభినందించారు. స్కూల్ యాజమాన్యం చూపిన చొరవ, ఆదరాభిమానాలకు బాలిక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి, ఆనందం వ్యక్తం చేశారు.

ఎండ్లూరు వాసికి డాక్టరేట్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సుబ్బారావును అభినందిస్తున్న గ్రామ నాయకులు

మండలంలోని ఎండ్లూరు గ్రామవాసి కంకిపాటి సుబ్బారావు డాక్టరేట్ పొందారు. ఆయన చెన్నైలోని అన్నామలై యూనివర్సిటీ చిదంబరం నుంచి గణిత శాస్త్రంలో డాక్టరేట్ సాధించారు. గైడ్ డాక్టర్ ఎలన్ గోవల్, కో గైడ్ కే గంగాధర్‌ల పర్యవేక్షణలో కంప్యూటర్ సిమ్యులేషన్ ఫర్ ధర్మల్ ఫిజికల్ ప్రాపర్టీ నాన్ ఫ్లూయిడ్ మరియు నాన్ న్యూటొనియన్ ఫ్లూయిడ్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఆయన డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన సుబ్బారావును గ్రామ నాయకులు కుంచాల అంజయ్య, ఎంపీటీసీ కంకిపాటి వెంకటేశ్వరరావు, నాయకులు కంకిపాటి లక్ష్మయ్య, కంకిపాటి అంజిబాబు, కంకిపాటి సురేష్ తదితరులు అభినందించారు.

ప్రత్యామ్నాయం చూపి షాపులు తొలగించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల ప్రహరీకి ఆనుకొని గత 20 సంవత్సరాలుగా వివిధ రకాల పని వారు బంకులు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే ప్రహారి కట్టాలనే సాకుతో వైద్యశాల అధికారులు జేసీబీతో తమ షాపులను కూల్చడం బాధాకరమని వాపోయారు. మంగళవారం వారంతా తమకు ప్రత్యామ్నయ స్థలం చూపి షాపులు తొలగించాలని కోరారు. న్యాయం చేయాలని కోరుతున్నారు.

ప్రజాశక్తి 3
బుధవారం 29 మే 2024

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

ఘనంగా జయంతి వేడుకలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు, దివంగత నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా యర్రగొండపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు, సీనియర్ నేత డాక్టర్ మన్నె రవీంద్ర పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, మంత్రూ నాయక్, కంచర్ల సత్యనారాయణ గౌడ్, బివి సుబ్బారెడ్డి, మెడబలిమి అచ్యుతరావు, కె భాస్కర్, చీదెళ్ల నాగేశ్వరరావు, కొత్తమాసు సుబ్రమణ్యం, ఒంగోలు ఆదిరెడ్డి, షేక్ మస్తాన్‌వలి, వెంకట్రావు గౌడ్, గురిజేపల్లి జిలాని, షేక్ వలి, గోళ్ల సుబ్బారావు, మహేష్ నాయుడు, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పెద్దదోర్నాలలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆదేశాల మేరకు ఆ పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుధాకర్‌రెడ్డి, శేషాద్రి, శ్రీనివాస యాదవ్, కె సుబ్బారెడ్డి, సత్యనారాయణ, చంటి, ఈదర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, మండల కార్యదర్శి తాటితోటి నరసింహారావు, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, గ్రామ మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొడ్డు శంకర్, సొసైటీ మాజీ అధ్యక్షులు సాదినేని శ్రీరామ్మూర్తి, నాయకులు రావులపల్లి వెంకట సురేష్ బాబు, రావుల సుబ్బారావు, పావులూరి నారాయణస్వామి చౌదరి, ఆళ్ల రాము, వేమా అంకంశెట్టి, మండల తెలుగు మహిళా అధ్యక్షులు ఎన్ మాధవీలత పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎరిక్షన్‌బాబు, చిత్రంలో మన్నె రవీంద్ర

రాచర్ల: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా రాచర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్టీఆర్ సినిమా పాత్రలు, ముఖ్యమంత్రిగా ప్రజలకు చేసిన సేవలు మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు దప్పిలి కాశిరెడ్డి, ఐటీడీపీ అధ్యక్షుడు పటాన్ సనాఉల్లా ఖాన్, తెలుగు యువత అధ్యక్షుడు సొంటం కళ్యాణ్ రెడ్డి, ఎన్టీఆర్ అభిమానులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాలలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పిస్తున్న టిడిపి నాయకులు

కొమరోలు: ప్రకాశం జిల్లా కొమరోలు మండలంలోని తాటిచెర్ల మోటు జంక్షన్‌లో కొమరోలు మండలం టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తాటిచెర్ల మోటు జంక్షన్‌లో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అనంతరం బోనేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావు కారణజన్ముడు అని కొనియాడారు. టిడిపి సీనియర్ కార్యకర్త పందనబోయిన భూపాల్ మాట్లాడుతూ దివంగత ఎన్‌టిఆర్ తెలుగు జాతి గుండె చప్పుడు అని కొనియాడారు. తెలుగు నేలలో గుర్తుండిపోయే మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు బొమ్మని రవి, కాశీరావు, మహేష్, బాలరాజు, మేకల శ్రీను, నాయుడు, పి పుల్లయ్య, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

రాచర్లలో ఎన్టీఆర్‌కు టిడిపి నాయకుల ఘన నివాళి

కొమరోలు మండలంలో వేడుకలు నిర్వహిస్తున్న బోనేని వెంకటేశ్వర్లు తదితరులు

ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కీర్తిశేషులు నందమూరి తారకరామారావు ఆశయసాధనకు కృషి చేయాలని పలువురు టిడిపి నేతలు పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి ఒంగోలు నియోజకవర్గ కార్యాలయంలో నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకలకు యువ నేత మాగుంట రాఘవరెడ్డితో పాటు టిడిపి ముఖ్య నేతలు పాల్గొని కేకును కట్ చేసి.. పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రులు ఆచార్య దైవం ఎన్టీ రామారావు అని, పేదల గుండెలలో సుస్థిరంగా నిలిచాలన్నారు. కిలో 2 రూపాయలకే బియ్యం, పేదలకు ఇళ్లు, బిసిలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఆయన స్ఫూర్తితో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ ఆశయసాధనకు కషి చేయాలన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి-బిజెపి-జనసేన కూటమి విజయం సాధించటం ఖాయమని, మరోసారి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ వైవి.సుబ్బారావు, శాసనాల వీరబ్రహ్మం, టివి శ్రీరామమూర్తి, పల్లపోతు వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వరరెడ్డి, జి.రాజ్‌విమల్, బండారు మదన్, రావుల పద్మజ, ఆర్ల వెంకటరత్నం, నాళం నరసమ్మ, బీరం అరుణ, పసుపులేటి సునీత, కె.కుసుమకుమారి, తెలుగు మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉలిచిలో అన్నదానం

నందమూరి తారక రామారావు 101వ జయంతి కార్యక్రమం ఉలిచి గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ చుంచు చలమయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చుంచు సింగయ్య పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పొగాకు సమాఖ్య మాజీ అధ్యక్షుడు చుంచు శేషయ్య కేకును కట్ చేసి.. పంపిణీ చేశారు. అనంతరం 500 మందికి అన్నదానం చేశారు కార్యక్రమంలో మండవ మురళీకష్ణ, ప్రొఫెసర్ నన్నపనేని చంద్రశేఖర్, యర్రంనేని నరసింహారావు, యర్రా అంజయ్య, యర్రంనేని వెంకట శేషయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గ్రంథాలయాలు విద్యార్థుల జ్ఞానసముపార్జన, సామాజిక వికాసానికి ఎంతగానో దోహదపడుతున్నాయని, ప్రతి విద్యార్థీ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథపాలకురాలు కటికల ఝాన్సీ అన్నారు. మంగళవారం యర్రగొండపాలెం గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరాల్లో విద్యార్థులకు గణితంలో పజిల్స్, సుడోకు, చదరంగం, క్యారమ్స్ వంటి మనోల్లాసం కలిగించే ఆటలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల విశిష్టత, పుస్తకపఠనం ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. పుస్తకపఠనం, డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రోజులో కనీసం ఒక గంట సేపయినా గ్రంథాలయాలకు వచ్చి చదవడం అలవాటు చేసుకోవడం ద్వారా ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటలాడుతున్న చిన్నారులు

చిత్రలేఖనంపై శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల శాఖా గ్రంథాలయంలో మంగళవారం గ్రంథపాలకుడు డి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతులను నిర్వహించారు. విద్యార్థులకు కథలు చదివించడం, కథలు చెప్పించడం, డ్యాన్స్ నేర్పారు. ఫ్యాకల్టీ శేషరెడ్డి డ్రాయింగ్ గీయడంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్రలేఖనంపై శిక్షణ ఇస్తున్న ఫ్యాకల్టీ శేషరెడ్డి

గల్లంతయిన యువకుడి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-దర్శి

యాతం మణికంఠరెడ్డి (ఫైల్)

తాళ్లూరు మండలం రామభద్రాపురానికి చెందిన యాతం వెంకటేశ్వర్‌రెడ్డి కుమారుడు మణికంఠరెడ్డి(18) ఆదివారం రామతీర్థం రిజర్వాయర్‌లో కనిపించకుండా పోయి మంగళవారం ఉదయం శవమై తేలాడు. మణికంఠరెడ్డి తన మిత్రులతో కలిసి ఆదివారం రామతీర్థం రిజర్వాయర్‌లో సరదాగా ఈతకెళ్లి అక్కడ ఈతకొడుతూ లోపలికి వెళ్లి కనిపించకుండా పోయాడు. అనంతరం స్నేహితులు వచ్చి కనిపించలేదని చెప్పగా గజగతగాళ్లు వెతికినా కూడా ప్రయోజనం లేకపోయింది. మంగళవారం ఉదయం మృతదేహం ఒకపక్కకు కొట్టుకొని వచ్చింది. మృతదేహం అంతా చీకిపోయి, చేపలుతిని, పురుగులు పట్టి చూడడానికి ఇబ్బందికరంగా ఉంది. అనంతరం అక్కడే పక్కనే మణికంఠరెడ్డి మృతదేహాన్ని ఖననం చేశారు. దీంతో రాంభద్రాపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వెంకటేశ్వర్‌రెడ్డికి కుమారుడు మణికంఠరెడ్డి, కుమార్తె సంతానం కాగా కుమారుడు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోయారు. మణికంఠం ఇంటర్మీడియట్ చదివి గంగవరంలో ఒక షాపులోకి పనికి వెళ్తున్నాడు. ఇంతలో ఈ ఘటన చోటు చేసుకొని ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది.

నిందితులతో అటవీశాఖ అధికారులు

పోలీసుల అదుపులో వేటగాళ్లు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం దిగువమెట్ట చెక్ పోస్ట్ వద్ద అటవీ శాఖ అధికారులు వన్యప్రాణులను వేటాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వన్య ప్రాణులను వేటాడి తరలిస్తున్న కారు అందులోని మూడు ఉడుములు, రెండు గొడ్డళ్లు, రెండు మొబైల్ ఫోన్లు అటవీశాఖ అధికారులు స్వాధీనం కేసు నమోదు చేశారు. మొత్తం ఐదు మంది నిందితులలో ఒకరు పరారయ్యారని, పరారైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ అర్జునరావు

ఉపాధి హామీ పనుల తనిఖీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని మొగుళ్లపల్లి గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి అర్జునరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ గ్రామంలో జరుగుతున్న ఫారంపాండ్, హార్టికల్చర్ పనులను పరిశీలించారు. కందకాలు తవ్వుతున్న ఉపాధి కూలీలతో మాట్లాడారు. రోజువారి వేతనం రూ.300 వచ్చే విధంగా కూలీలకు అవగాహన కల్పించి పని చేయించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం యర్రగొండపాలెంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశపు భవనంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అందరు కూలీలకు పని కల్పించడంతో పాటుగా ప్రతి గ్రామంలో ఫారంపాండ్లు, అమృత్ సరోవర్ కుంటలు, ప్లాంటేషన్ పనులు చేపట్టాలని అన్నారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వైవి నాగేశ్వర ప్రసాద్, ఏపీఓ ఎం శైలజ, ఐటిడిఎ ఎపీఓ కె నాగేశ్వరరావు, ఈసీ లక్ష్మా నాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎం ఆంజనేయులు

'ఉపాధి హామీ'ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి - మేదరమెట్ల

మండలంలోని కొరిసపాడు గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం ఆంజనేయులు మంగళవారం పరిశీలించారు. కూలీలతో మాట్లాడారు. జాతీయ ఉపాధి హామీ పనిని కాపాడుకోవలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఈపాటికే ఉపాధి హామీ కూలీలకు అనేక అలవెన్సులను ఎగవేసే ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉందని అన్నారు. గతంలో పారా, పొలుగు, టెంట్, మంచి నీళ్ల వంటి సౌకర్యాలకు సంబంధించి పారితోషకం ఇచ్చే వారని గుర్తు చేశారు. ప్రస్తుతం వాటన్నింటినీ మటుమాయం చేశారని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. కనుక ఈ పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూలీలదేనని అన్నారు. సక్రమంగా పని చేస్తూ ఉండాలని సూచించారు. రూ.600 రోజు కూలీతో 200 రోజులు పనిని చూపించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. కూలీలకు స్లిప్పులు కచ్చితంగా అందే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

రోగులకు పండ్లు, మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రి నందు వేసవిని దృష్టిలో ఉంచుకొని రోగులకు పండ్లు, బ్రెడ్, మజ్జిగ పాకెట్లను నాగబైరు గాయత్రి ఆర్థిక సహకారంతో రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మగ్బుల్ అలీ, డాక్టర్ సిద్ధార్థ మాట్లాడుతూ ఆసుపత్రి అవసరాలకు తగిన విధంగా ఉచితంగా మినరల్ వాటర్‌తో పాటు, బెడ్ షీట్స్ వంటి అనేక రకాల వైద్య పరీక్షలు నిర్వహించే పరికరాలు అంద చేసిన రోటరీ ప్రతినిధులకు ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, రోటరీ సభ్యులు కోట శ్రీనివాసరావు, పాబోలు వెంకన్న, రోటరీ సిబ్బంది అడ్డగడ శివరామకృష్ణ పాల్గొన్నారు.

చంద్రశేఖరరావుతో షాడో సంస్థ ప్రతినిధి రాజా సాల్మన్

మానవ అక్రమ రవాణాపై అవగాహన

ప్రజాశక్తి - చీరాల

మానవ అక్రమ రవాణా అరికట్టడం, స్త్రీ శిశు సంరక్షణపై అందరూ తమ వంతు బాధ్యతగా ఉండాలని చీరాల రైల్వే స్టేషన్ కమాండర్ బి చంద్రశేఖరరావు, షాడో సంస్థ ప్రతినిధి రాజా సాల్మన్ అన్నారు. మానవ అక్రమ రవాణాపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి స్త్రీ, శిశు సంక్షేమంపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సమన్వయ సమావేశం వలన అందరూ సమిష్టిగా పనిచేసే అవకాశం ఉందని అన్నారు. రైల్వే శాఖ ఇటువంటి కార్యక్రమాలు అమలు చేయటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ రమాదేవి, ఎం సింగయ్య, ఎస్ఎస్ పి రాహుల్, ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్ట్మెంట్ పురుషోత్తం, డిసిపిఓ రాము, షాడోస్ సిబ్బంది బి భాగ్యలక్ష్మి, బి అలేఖ్య పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ముప్పవరం టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని ముప్పవరం టిడిపి కార్యాలయంలో మంగళవారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో టిడిపి జిల్లా నాయకులు, డైరీ మాజీ చైర్మన్ బాలిన రామసుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కర్రీ వెంకట సుబ్బారావు, టిడిపి మండల అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, ధూళిపాళ్ల వీరనారాయణ, జాగర్లమూడి నాగేశ్వరరావు, గరిమిడి జగన్ మోహనరావు, వలపర్ల సుబ్బారావు, గుర్రం శేఖర్ బాబు, నార్నె శ్రీకాంత్, సరికొండ శ్రీనివాసరాజు, తెలగతోటి రాధాకృష్ణ మూర్తి, రేణింగవరం మాజీ సర్పంచ్ అమర్తపూడి ఏసోబు, బోరెడ్డి ఓబుల్‌రెడ్డి, గొట్టిపాటి కాజా స్వామి, మాజీ సర్పంచి ఉన్నం రవి, కొమ్మారెడ్డి శ్రీనివాస రెడ్డి, ఆదిరెడ్డి, మాజీ సర్పంచి తాటి చిన సుబ్బారావు పాల్గొన్నారు. కోటపాడు గ్రామంలో అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తాటి చినసుబ్బారావు, వడ్డవల్లి వీరనారాయణ, పెదఅంజయ్య, గుంటుపల్లి సింగరావు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పిస్తున్న అక్కయ్యచౌదరి

కారంచేడు : స్థానిక టిడిపి కార్యాలయంలో పర్చూరు ఎఎంసి మాజీ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. టిడిపి గ్రామ అధ్యక్షుడు కంభంపాటి నరేంద్ర, జాగర్లమూడి నాని, కంభంపాటి శ్రీనివాసరావు, పాతూరి శివరాం, పాతూరి ఆదిలక్ష్మి, బోయిన శీను పాల్గొన్నారు. పోతినవారిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. టిడిపి గ్రామ అధ్యక్షులు పోతిన శ్రీనువాసురావు, మహిళ కార్యదర్శి గోరంట్ల రమాదేవి, కొత్తపల్లి వెంకట్రావు, పోతిన వెంకటరావు, పోతిన హిమబిందు, పోతిన శివపార్వతి, పాలేటి శ్రీరామ్, ఎనికపాటి మస్తానరావు, పాలేటి సాయి, పోతిన మురళీ కృష్ణ పాల్గొన్నారు. స్వర్ణ గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో టిడిపి నాయకులు మాలెంపాటి చిన్న నారాయణ పాల్గొన్నారు.

బాపట్లలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

బాపట్ల : ఎన్‌టిఆర్ 101వ జయంతి వేడుకలు మండలంలోని అప్పికట్లలో ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు ఇనగంటి గాంధీ మాట్లాడారు. టిడిపి నాయకులు అమర్నాథ్, కుర్ర ప్రభాకరరావు, పూర్ణచంద్ర రావు, సుబ్బారావు, సీతారామయ్య, శివన్నారాయణ, ప్రమోద్, శ్రీకాంత్, శ్రీను పాల్గొన్నారు.

సంతమాగులూరు : మండలంలోని పుట్టావారిపాలెం సమీపంలోని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ అతిథి గృహంలో ఎన్‌టిఆర్ 101వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం భారీ కేకు కట్ చేశారు. టిడిపి నాయకులు తేలప్రోలు రమేష్, చేవూరి వాసురెడ్డి, ధూపాటి ఏసోబు, గాడిపర్తి వెంకటరావు, పసుపులేటి కోటేశ్వరరావు, అయినాల శ్రీనివాసరావు, జిరా విజయ్ బాబు, మాదాల సుబ్బారావు పాల్గొన్నారు.

సంతమాగులూరులో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కొల్లూరులో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి

కొల్లూరు : స్థానిక టిడిపి కార్యాలయం, క్రాప గ్రామంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. టిడిపి అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, టిడిపి అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, గుమ్మడి శివ, సుంకర బాబురావు, సత్య కుమార్ పాల్గొన్నారు.

రేపల్లెలో పండ్లు పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు

రేపల్లె : ఎన్‌టిఆర్ 101వ జయంతి వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయం, మండలంలోని పేటేరులో మంగళవారం నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు జివి నాగేశ్వరరావు మాట్లాడారు. సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో కూడు, గూడు, నీడ, నీరు అందించాలనే సదుద్దేశంతో టిడిపిని స్థాపించారని అన్నారు. ప్రభుత్వ వైద్యశాల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. టిడిపి పట్టణ అధ్యక్షులు పట్టాభి రామారావు, వెనిగళ్ళ సుబ్రమణ్యం సూర్య రాజు పాల్గొన్నారు.

అద్దంకిలో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

అద్దంకి : స్థానిక పోతురాజు గండి సమీపంలో టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

పర్చూరులో ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పిస్తున్న టిడిపి నాయకులు

పర్చూరు : స్థానిక టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. చెరుకూరు గ్రామంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఉషారాణి కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

కోటపాడులో ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పిస్తున్న నేతలు

ఇంకొల్లు : స్థానిక టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్టూరు : ఎన్టీఆర్ జయంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూల మాలవేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

చినగంజాం : స్థానిక టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఎన్‌టిఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పొద వీరయ్యచౌదరి, నాయకులు పాల్గొన్నారు.

మేదరమెట్లలో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

మేదరమెట్ల : ఎన్‌టిఆర్ 101వ జయంతిని మండలంలోని రావినూతల గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. టిడిపి గ్రామ అధ్యక్షుడు కారుసాల గురుబాబు ఆధ్వర్యంలో జరిగిన సభలో పురుషులతో పాటు మహిళలు పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

చెరుకుపల్లి : స్థానిక టిడిపి కార్యాలయం వద్ద టిడిపి మండల అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. నడింపల్లి, కావూరు, గూడవల్లి గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కందుల వెంకటేశ్వరరావు, విశ్వంశెట్టి శ్రీనివాసరావు, దివి శ్రీనివాసరావు, నాగుల పున్నారావు, పటాన్ మున్నా, తాత సీతయ్య, పేరం శంకర్ బాబు, వంగర శ్రీనివాసరావు, బట్టు సుధాకర్ పాల్గొన్నారు. రాంబట్లపాలెంలో టిడిపి ఉపాధ్యక్షులు పిట్టు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

ఐలవరంలో ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పిస్తున్న నేతలు

భట్టిప్రోలు : ఐలవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. భట్టిప్రోలు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తునుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వెల్లటూరు, పల్లికోన, పెదపులివర్రు, పెదలంక గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళి అర్పించారు.

సత్తా చాటిన పొద్దుటూరు ఎడ్లజత

ప్రజాశక్తి- సిఎస్‌పురం

శ్రీకోదండరామ స్వామి వార్షిక కల్యాణ మహోత్సవంలో భాగంగా మండల పరిధిలోని డిజేపేట గ్రామంలో ఎడ్లపోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 8 జతల ఎడ్లు పాల్గొన్నాయి. వైఎస్ఆర్ కడప జిల్లా, పొద్దుటూరు మండలం, చౌటపల్లి గ్రామానికి చెందిన మార్తాల చంద్రఓబుల్ రెడ్డి ఎడ్ల జత 2,509 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. విజేతకు డాక్టర్స్ ఫార్మసీ ఎమ్‌డి తులబందల చలమయ్య నాయుడు సహకారంతో రూ.70,000 నగదు అందజేశారు. నంద్యాల జిల్లా, సిరివెళ్ల మండలం, గుంపరమానిదెన్నె గ్రామానికి చెందిన కుందూరి రాంభూపాల్ రెడ్డి ఎడ్ల జత 2,381 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో నిలిచాయి. విజేతకు మితికేల గురవయ్య సహకారంతో రూ.50,000 నగదు అందజేశారు. బాపట్ల జిల్లా బల్లికురవ గ్రామానికి చెందిన పావులూరి వీరాస్వామి చౌదరి ఎడ్ల జత 2,363 అడుగులతో తతీయ స్థానంలో నిలిచాయి. విజేతకు దేవస్థానం కమిటీ వారి సహకారంతో రూ.30,000 నగదు అందజేశారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొన్న అన్ని ఎడ్ల జతల యాజమానులకు ఒక్కొక్కరికి 10,000 వంతున కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పావలి తిరుపతయ్య, పావలి తిరుపతయ్య , మాజీ ఎంపిటిసి గోదాసు జయ రాములు, మితికేల గురవయ్య, తులబందుల చిన్న గురవయ్య, కటకం సత్యనారాయణ, పావలి తిరుపతయ్య, పంచాగ్నుల రామమూర్తి శర్మ, గంజరపల్లి వెంకటేశ్వర్లు, ముత్యాల తిరుపతిరెడ్డి, పావలి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

బండ లాగుతున్న ఎడ్ల జత

మాట్లాడుతున్న మాలకొండారెడ్డి

ఉత్సాహంగా సమ్మర్ క్యాంపు

ప్రజాశక్తి -పామూరు

నిల్వ ఉన్న తినుబండారాలు, కూల్ డ్రింక్స్‌ను వినియోగించరాదని జెవివి రాష్ట్ర నాయకులు వి. మాల కొండారెడ్డి తెలిపారు. సమ్మర్ క్యాంప్ ,చిల్డ్రన్ క్లబ్ కార్యక్రమాన్ని రెండవ రోజూ మంగళవారమూ కొనసాగించారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ చిన్న పిల్లలకు నిల్వ ఉన్న తిను బండారాలను కొనిపించవద్దని కోరారు. విద్యార్థులు సెలవు దినాల్లో ఆటపాటలతో ఆనందం గడపాలని సూచించారు. టీవీలు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. చందమామ పుస్తకాలు చదువు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు జై.వెంకట్రావు మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాదుషా, నాయకులు భానుమతి, జెవివి నాయకుడు శంకర్ పాల్గొన్నారు.

పోలీసుల కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-కురిచేడు

మండల పరిధిలోని కాటంవారిపల్లెలో పోలీసులు మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. త్రిపురాంతకం సిఐ సుబ్బారావు ఆధ్వర్యంలో కురిచేడు ఎస్ఐ శ్రీకాంత్, త్రిపురాంతకం ఎస్ఐ సాంబశివరావు, దొనకొండ ఎస్ఐ సందీప్ కుమార్ తమ సిబ్బందితో ఇంటింటి సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధృవీకరణ పత్రాలు లేని 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కూలీలకు బకాయి వేతనాలు చెల్లించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉల్లంఘనకు పాల్పడుతున్నట్లు ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు ఆరోపించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రకారం ఉపాధి పనులు చేసే కూలీలకు వారం చివరి రోజున కూలి డబ్బులు చెల్లించాల్సి ఉందన్నారు. ఆరు వారాలు గడుస్తున్నా కూలీలకు డబ్బులు చెల్లించలేదన్నారు. మండల పరిధిలోని హనుమంతపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆరు వారాల నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని కూలీలు తెలిపినట్లు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కాగితాలపై చట్టాలు చేస్తే సరిపోదని వాటిని సక్రమంగా అమలు చేసే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. బాధ్యతను విస్మరించిన, చట్టాలను ఉల్లం ఘించిన వారు చట్టపరంగా దోషులవుతారన్నారు.ఉపాధి బిల్లు వారం చివరి రోజు చెల్లించకుంటే ఎన్ని రోజులు ఆలస్యం అవుతదో అన్ని రోజులకు కూలీలకు రావాల్సిన బిల్లుకు అదనంగా వడ్డీ కట్టి చెల్లించాలని చట్టం చెబుతుందన్నారు. కరువు కాలంలో వారాల తరబడి బిల్లులు చెల్లించకపోతే కూలీలు ఏం తిని పనిచేయాలని ఆయన ప్రశ్నించారు.కుటుంబ పోషకోసం కూలీలు అప్పులు చేసి వాటి సకాలంలో చెల్లించకపోవడంతో మళ్లీ అప్పు పుట్టే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కూలీలకు వడ్డీతో కలిపి బిల్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్ట ప్రకారం కూలీలకు వేతనం అమలు చేయడంతో పాటు ఉపాధి పనుల్లో వస్తున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగొండయ్య, ఏలియా, బ్రహ్మయ్య, బాల వెంకటరెడ్డి, బాలకాశి, మీరయ్య, నాగయ్య, దేవిడ్, కేశవులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న బడుగు వెంకటేశ్వర్లు

హైవే రోడ్డుపై అడ్డుగా వేసిన కట్ట

నష్టపరిహారం చెల్లించలేదని..

రహదారిపై అడ్డుకట్ట

ప్రజాశక్తి-సిఎస్.పురం

సింగరాయకొండ-మైదుకూరు నేషనల్ హైవే నిర్మాణం కోసం రైతులు తమ భూములు ఇచ్చారు. అయితే వారికి ఇంత వరకూ నష్టపరిహారం చెల్లించలేదు. దీంతో ఆగ్రహించిన రైతులు సింగరాయకొండ-మైదుకూరు నేషనల్ హైవేపై సిఎస్.పురం సమీపంలో గుంతలు తీసి మట్టితో అడ్డుకట్ట వేశారు. అందిన వివరాల ప్రకారం.. సిఎస్‌పురం గ్రామానికి చెందిన బండారు సుశీల, బత్తుల విజయమ్మ, బండారు గోవిందమ్మ అనే రైతులకు కోవిలంపాడు రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 101లో ఎ.1.13సెంట్లు భూమి నేషనల్ హైవే రోడ్‌లో పోయింది. ఆ భూమికి సంబంధించి నష్టపరిహారం చెల్లించాలని బాధితులు తహశీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గెజిట్‌లో 97 సెంట్లు భూమి మాత్రమే రోడ్‌లో ఉందని, మిగతా పొలంతో తమకు సంబంధం లేదని అధికారులు చెబుతూ నష్టపరిహారం చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారు. రైతులు రోడ్డుకు అడ్డుగా మట్టితో కట్ట వేసిన విషయం గురించి తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడారు. నష్టపరిహారం వెంటనే చెల్లిస్తామని చెప్పడంతో రోడ్డు అడ్డుగా పోసిన మట్టిని తీసి గుంతను పూడ్చి చదును చేశారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

- వేలాడుతున్న తీగలు
- పొంచి ఉన్న ప్రమాదం
- ఆందోళనలో ప్రజలు

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

తీగలు కిందకు వేలాడుతున్నా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్న విద్యుత్ శాఖ అధికారులపై నల్లమడుగుల ఎస్‌టి కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నల్లమడుగుల ఎస్‌టి కాలనీకి సమీపంలో పంచాయతీ వారు డీప్ బోర్ ఏర్పాటు చేశారు. బోరుకు సమీపంలో విద్యుత్ సౌకర్యం లేదు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని పంచాయతీ వారు విద్యుత్ శాఖ అధికారులకు అనేక సార్లు విన్నవించినా పట్టించుకోలేదు. దీంతో పంచాయతీ అధికారులు దాదాపు 200 మీటర్ల మేర దూరంలో ఉన్న ఎస్‌టి కాలనీలోని విద్యుత్ స్తంభం నుంచి డీప్ బోర్ వరకు కేబుల్ వైర్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇచ్చి కాలనీవాసులకు నీరు సరఫరా చేస్తున్నారు. కేబుల్ వైరు తక్కువ ఎత్తులో ఉంది. దీంతో ఏప్రమాదానికి గురి కావాల్సి వస్తుందోనని ఎస్‌టి కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. గాలి వాన వస్తే తీగలు అటు ఇటూ ఊగుతున్నట్లు తెలిపారు. దీంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. విద్యు తీగలకు సపోర్టుగా ఏర్పాటు చేసిన కర్రలు ఒరిగిపోతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

విద్యుత్ తీగలకు సపోర్టుగా ఏర్పాటు చేసిన కర్ర

చేతికి అందే ఎత్తులో ఉన్న విద్యుత్ తీగ

భయంగా ఉంది

యాటగిరి పుల్లయ్య, మాజీ సర్పంచ్

కరెంటు తీగలు చాల కిందికి ఉన్నాయి. కాలనీ పిల్లలు ఆ ప్రాంతంలో తిరుగుతుంటారు. బర్రెలు కూడా అక్కడే తిరుగుతుంటాయి.దీంతో ఎత్తు తక్కువలో ఉన్న కరెంటు తీగల వల్ల ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని భయంగా ఉంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలి

పట్టించుకోవడం లేదు

ముడుమాల నారాయణరెడ్డి, ఉపసర్పంచ్

సమస్యలను ఐదు సంవత్సరాలుగా విద్యుత్ శాఖ అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదు. స్తంభాలకు అవసరమైన మేర నగదు చెల్లిస్తామని చెప్పినా స్తంభాలు ఏర్పాటు చేయడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి స్తంభాలు ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించాలి.

ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి- కొండపి

స్థానిక టిడిపిలో కార్యాలయంలో కీర్తి శేషులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ తెలుగువాడి ఖ్యాతి దేశానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్‌టిఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు బొడ్డపాటి యలమందనాయుడు, రాష్ట్ర నాయకులు రావిపాటి సీతమ్మ, వసంతరావు, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు బత్తుల నారాయణస్వామి, దామా మురళి, మండల మహిళా అద్యక్షురాలు బొద్దులూరి ప్రసన్నలక్ష్మి, బి.సోమయ్య, ఎన్.సుబ్బరామయ్య, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

కొండపిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే స్వామి

టంగుటూరు : కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ నేటి తరం నాయకులకు స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు తెలిపారు. ఎన్‌టిఆర్ 101వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేకు ను కత్తిరించి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు పోతుల నరసింహారావు, టిడిపి మండల అధ్యక్షుడు కామని నాగశ్రీను, నాయకులు చిడిపోతు వెంకటేశ్వర్లు, కామినేని కోటేశ్వరరావు, నార్నే హరిబాబు, చిడిపోతు నాయుడు, రావూరి సతీష్ బాబు, కసుకుర్తి శ్రీధర్, చదలవాడ వేణు పాల్గొన్నారు.

దర్శి : కీర్తి శేషులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక శిర్డీ సాయిబాబా వద్ధాశ్రమంలో వద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారశెట్టి పాపారావు, టిడిపి ఇన్‌ఛార్జి గోరంట్ల రవికుమార్, నగర పంచాయతీ చైర్మన్ నారశెట్టి పిచ్చయ్య, టిడిపి మండల అధ్యక్షులు కూరపాటి శ్రీను, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి : కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ జయంతి నిర్వహించారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, యూత్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరి పంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ అహ్మద్, చింతలపూడి తిరుపాలు, ఈదర రవికుమార్, రాచర్ల వెంకటనారాయణ, షేక్ బారా ఇమామ్ పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయం తిరుపతి రెడ్డి, ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, కుందూరు నారాయణరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, తిరుపతిరెడ్డి, రమేష్ రెడ్డి, గంగరాజు యాదవ్, నరసయ్య,కత్తి తిరుపాలు, సర్పంచి సానికొమ్ము బ్రహ్మారెడ్డి, దశరథ,రాజా రామిరెడ్డి, బాలనారాయణ ,సుమిత్ర తిరుపతిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

దొనకొండ : కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, టిడిపి నాయకులు, దుగ్గెంపూడి చెంచయ్య, పత్తి వెంకటేశ్వర్లు, కొమ్మతోటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శింగరాయకొండ : టంగుటూరులో టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ సేవాసమితి అధ్యక్షుడు రావూరి తిరుమల రాధా కష్ణ ఆధ్వర్యంలో రావూరి వినీల మెమోరియల్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యశిబిరాన్ని మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచి బెల్లం జయంత్ బాబు ప్రారంభించారు. తొలుత ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్‌టిఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జెజవాడ వెంకటేశ్వర్లు, మక్కెన కోటేశ్వరరావు, సర్పంచి మమత, సేవాసమితి సభ్యులు గోపి సాయికష్ణ, మురళి, బైసాని సుబ్బారావు, మౌలాలి, వైద్యులు రావూరి చంద్రశేఖర్, వలి పాల్గొన్నారు.

చీమకుర్తి : కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కందిమళ్ళ గంగాధరరావు, కాట్రగడ్డ రమణయ్య, ఉన్నం సుబ్బారావు, గొల్లపూడి సుబ్బారావు, సూరంపల్లి హనుమంతరావు,రఫీ, మోమిన్, అబ్‌సాలేహా, శేషయ్య, చలమయ్య, రాఘవరావు, అమానుల్లా పాల్గొన్నారు. **సిఎస్‌పురం రూరల్ :** కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగిశెట్టి చిన్నమాల కొండయ్య , దేవెండ్ల తిరుపతయ్య, పోకల మాల్యాద్రి, తోట వెంకటేశ్వర్లు, షేక్ షాను, బత్తుల వెంకటాద్రి, బండారు వెంకటరామయ్య, కువారపు ఏసురత్నం, బలబద్ర రవి, చామల తిరుపతిరెడ్డి, ఓంశివయ్య పాల్గొన్నారు.

మద్దిపాడు : కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, ఎఎంసి మాజీ చైర్మన్ మండవ రంగారావు, శుద్ధపల్లి అనిల్, శుద్ధపల్లి నరసింహారావు, శుద్ధపల్లి సుబ్బారావు, భానుచందర్, అన్నమనేని సుబ్బారావు, పాటిబండ్ల అజయ్ బాబు, ముళ్ళూరి మురళి,చింతల శ్రీనివాసరావు, రావి నరసింహారావు, రావి వరప్రసాద్, రావి మహేష్, నాగన్నపాలెం సర్పంచి కాకర్ల విజయ్, బురేపల్లి సర్పంచి రావి శేషయ్య, ఐటిడిపి నాగరాజు, నవీన్, జోసఫ్ పాల్గొన్నారు.

వెలిగండ్ల : కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిడిపి రాష్ట్ర కార్యదర్శి దొండ వెంకట సుబ్బారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, ఎంపిటిసి చిలకల వెంకటేశ్వర రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు కర్నాటి భాస్కర్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మీనిగా కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

దర్శిలో నివాళులర్పిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

కనిగిరిలో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

శేషగిరిరావుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

చిగురుపాటికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామానికి చెందిన లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మరియు టిడిపి నాయకుడు చిగురుపాటి శేషగిరిరావును కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మంగళవారం పరామర్శించారు. ఇటీవల శేషగిరిరావు కారుపై పెట్రోల్ పోసి తగులు పెట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ స్వామి శేషగిరిరావును పరామర్శించి ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శేషగిరిరావుకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కూనపురెడ్డి వెంకట సుబ్బారావు, మించాల బ్రహ్మయ్య, సుదర్శి ప్రసాదరావు, షేక్ మున్నా, గంగవరపు వెంకటరావు, చల్లా శ్రీనివాసరావు, ఎ. శ్రీను పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

కొండపి : కొండపి పొగాకు వేలం కేంద్రానికి కామేపల్లి, పచ్చవ గ్రామాలకు చెందిన రైతులు 1,141 బేళ్లు అమ్మకానికి తెచ్చారు.అందులో 985 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 156 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.320, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ.251.60 పైసలు పలికింది.

ముగిసిన గంగమ్మ తిరునాళ్ల

పిసిపల్లి : పాలేటి గంగమ్మ తిరునాళ్ల ప్రశాంతంగా ముగిసింది. ఈ నెల 24న ప్రారంభమైన తిరునాళ్ల సోమవారం రాత్రి దేవుడి ఊరేగింపు, మంగళవారం పొంగళ్ళతో ముగిసింది. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని పిసిపల్లి ఎస్ఐ టి.రమేష్‌బాబు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. కనిగిరి డిఎస్‌పి రామరాజు ఆధ్వర్యంలో కనిగిరి, పామూరు, కొండపి సిఐలు, కనిగిరి నియోజక పరిధిలోని ఎస్ఐలు, మర్రిపూడి, పొన్నలూరు, కొండపి ఎస్ఐలు, 80 మంది పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా అమ్మవారిని దర్శించుకొనేందుకు భక్తులు పోటెత్తినట్లు ఆలయ ఆస్థాన నిర్వహకులు బి. బ్రహ్మయ్య తెలిపారు.

జాలమ్మతల్లి గుడి వార్షికోత్సవం

శింగరాయకొండ : శింగరాయకొండలోని జాలమ్మ తల్లి గుడి వార్షికోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణకులు దాసరి యానాదిరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అమ్మవారిని దర్శించుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాగర్ గ్రంధి ఎక్స్‌ఫోర్టు ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో అన్నదానం నిర్వహించారు.

పిహెచ్‌సిల్లో నూరు శాతం

ఆరోగ్య కార్యక్రమాల అమలు : డిఎంహెచ్‌ఒ

ఒంగోలు కలెక్టరేట్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలు 100 శాతం అమలు జరిగేలా సబ్ యూనిట్ అధికారులు చూడాలని డిఎం,హెచ్‌ఒ డాక్టర్ డి.సురేష్ కుమార్ ఆదేశించారు. స్థానిక డిఎంహెచ్‌ఒ ఛాంబర్‌లో సబ్ యూనిట్ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం,హెచ్‌ఒ మాట్లాడుతూ నీటి నిల్వ ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేసే విధంగా చూడాలని, ప్రతి మండలంలో లైన్ డిపార్ట్‌మెంట్స్‌తో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. ప్రతి డెంగ్యూ మలేరియా కేసుకు ఏఎల్‌ఒ, ఐఎస్‌ఎస్, ఫాగింగ్ కార్యక్రమాలు జరిగే విధంగా పంచాయతీ కార్యదర్శిలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మాధవీలత సబ్ యూనిట్ వారీగా సమీక్షించారు.

గ్రంథాలయంలో పుస్తక పఠనం

ప్రజాశక్తి-కొత్తపట్నం

వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా కొత్తపట్నం శాఖ గ్రంథాలయంలో విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించారు. కథలు చెప్పించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు భాష అమ్మలాంటిదని తెలిపారు. తెలుగు భాషలోని తియ్యదనం గురించి తెలియజేస్తూ కవులు గురించి రాసిన అభినవగేయాలు, తెలుగు పద్యాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పురిణి శ్రీను, గ్రంథపాలకుడు సిహెచ్.అజయ్ బాబు పాల్గొన్నారు.

దొనకొండ : విద్యార్థులు గ్రంథాలయంలోని పుస్తకాలను చదవటం అలవాటు చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రభుత్వ కాలేజీ లెక్చరర్ విజయలక్ష్మి తెలిపారు. సమ్మర్ క్యాంపులో భాగంగా గ్రంథపాలకురాలు సుమతి అధ్వర్యంలో విద్యార్థుల చేత కథలు చెప్పటం, పుస్తకాలు చదివించారు. దేశభక్తి గీతాలు పాడించారు. **దర్శి :** విద్యార్థులు వేసవి సెలవుల్లో గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథపాలకుడు విజయ్‌కుమార్ అన్నారు. వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా నీతి కథలు చెప్పడం, చెస్ పోటీలు నిర్వహించారు.

విద్యార్థికి నగదు బహుమతి అందజేత

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

కొప్పోలులోని బెజవాడ సుందరరామయ్య ఎయిడెడ్ హైస్కూల్‌లో పదో తరగతి చదివిన నిడమర్తి స్వరూప్ 514 మార్కులు సాధించాడు. ఎన్‌టిఆర్ 101 జయంతి సదర్భంగా కొప్పోలు పాలకేంద్రం మాజీ చైర్మన్ కాట్రగడ్డ నాగేశ్వరరావు స్వరూప్‌కు రూ.2000 నగదును మంగళ వారం అందజేశారు. ఈ సందర్భంగా దాత నాగేశ్వరరావు మాట్లాడుతూ బెజవాడ సుందరరామయ్య ఎయిడెడ్ హైస్కూల్‌లో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతి ఏడాది ప్రోత్సహక నగదును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మునేంద్ర, టిడిపి నాయకులు డొడ్డక శేఖర్, కృష్ణమూర్తి,ఓంకార్, గోనుగుంట సుబ్బారావు, బొడపాటి హరిబాబు, పసల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న దాత కాట్రగడ్డ నాగేశ్వరరావు

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులు

చిత్రలేఖనంపై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకుని బంగారు భవిష్యత్తు ఏర్పర్చు కోవాలని గ్రంథాలయ పాలకులు సుగుణరావు కోరారు. స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖన తరగతులు నిర్వహించారు. సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ వీర్రాజు స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్ మాస్టర్ కత్తి బాల కోటేశ్వరరావు చిత్రలేఖనంను విద్యార్థినీ, విద్యార్థులకు నేర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

అన్నదానం చేస్తున్న రోటరీ అధ్యక్షులు బట్ట మోహనరావు

అన్నదానం పేదలకు వరం

ప్రజాశక్తి - వేటపాలెం

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జాండ్రపేట గంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం అన్నదానం చేశారు. సినీ డైరెక్టర్ ఆర్‌కె నల్లూరి మాట్లాడుతూ అన్నదానం చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులను అభినందించారు. భవిష్యత్తులో రోటరీ క్లబ్‌కు అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనను రోటరీ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. 60మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బట్ట మోహనరావు, కార్యదర్శి ఎవి సురేష్ బాబు, సేవా తత్పరులు కాలేశ్వరరావు, సీతారామయ్య, సప్రం రోహిణి కుమార్ పాల్గొన్నారు.

చలివేంద్రంలో ఖాళీగా దర్శనమిస్తున్న కుండలు

చలివేంద్రంలో ఖాళీ కుండలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక తహశీల్దారు కార్యాలయం ఆవరణలో వేసవి కాలం కావడంతో వివిధ కార్యాలయాలకు పనులపై వచ్చే వారి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని తహశీల్దారు టి ప్రశాంతి ఏర్పాటు చేశారు. అయితే అక్కడ ఏర్పాటు చేసిన కుండల్లో నీరు లేక ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఏర్పాటు చేసిన రెండు రోజుల్లోనే కుండలకు నీరు పోసే నాథుడే కరువయ్యారు. వివిధ పనులు మీద కార్యాలయాలకు వచ్చిన వారు నీటి కోసం కుండల వద్దకు వెళుతున్నారు. ఖాళీ కుండలు చూసి విస్తుపోతున్నారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి అద్దంకి

మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నేడు ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ తెలిపారు. సమావేశానికి అధికారులు హాజరై వారి శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర నివేదిక సమావేశంలో సమీక్షకు తీసుకు రావాలని కోరారు.

గిట్టుబాటు కాని 'ఉపాధి' కూలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

బతుకు దెరువు కోసం పేదలు సొంత గ్రామాలను వదిలి వలస వెళ్లకుండా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎంతో మేలు చేస్తుంది. జాబు కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి సంవత్సరంలో 100 రోజులు ఉపాధి ఈ పథకం ద్వారా చూపుతున్నారు. అయితే ఈ చట్టం సరిగ్గా అమలుకాక పేదల వలసలను నివారించలేక పోతు న్నాయి. ప్రతి ఏటా ఏప్రిల్ 1నుండి మార్చి 31వరకు వంద రోజులు పని కల్పించేం దుకు చేపడుతున్న చర్యల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో కాలువలు, చెరువులు, ఇంకుడు గుంటలు, పూడిక తీయడం వంటి పనులు చేస్తున్నారు. అయినప్ప టికీ వలసలు వెళుతూనే ఉన్నారు. మెరుగైన ఉపాధిని కోరుతున్నారు. గ్రామాల్లో కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేస్తే ఎక్కువ ఉపాధి కలుగుతుందని అంటున్నారు. ప్రజలకు ఏడాది పొడవు నా ఉపాధి దొరుకుతుందని చెబుతున్నారు. వంద రోజుల పనిదినాలు, ఉపాధి పనికి ఇస్తున్న కూలీ పెరుగుతున్న ఖర్చులతో కుటుంబ పోషణ సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. రోజుకు రూ.300కు మించి కూలీ గిట్టుబాటు కావడం లేదన్నారు.

ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజలు

మండలంలో 2.20లక్షల పనిదినాలు

ఉపాధి హామీ పథకం పేదలు వలస వెళ్లకుండా తమ కుటుంబాలను పోషించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం పథకం అమలు చేస్తుందని ఎన్ఆర్ఇజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ జాఫర్ అన్నారు. మండలంలో 2.20లక్షల పనిదినాలు కల్పించేందుకు ఆదేశాలు ఉన్నాయని అన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు లక్ష పనిదినాలు కల్పించామని అన్నారు. మిగిలిన 1.20లక్షల పనిదినాలు ఏదాది పూర్తయ్యే లోపు కల్పిస్తామని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి సమాఖ్య కృషి

ప్రజాశక్తి - బాపట్ల

ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల ప్రతిపాదనలు అమలు చేసే ఏజెన్సీలుగా మండల సమాఖ్యలు వ్యవహరిస్తాయని కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ అడిషనల్ డిపిఎం జె మోహన్ అన్నారు. మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కమ్యూనిటీ నేచర్ ఫార్మింగ్ ప్రాజెక్టు, సెర్ఫ్, డిఆర్డిఎ ప్రాజెక్టు సిబ్బందికి సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన దిశగా వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల విక్రయాల షాపుల ఏర్పాటు తోపాటు, దేశవాళీ ఆవుల కొనుగోలుకు అవసరమైన రుణాలను మండల, గ్రామ సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాలు రుణ సదుపాయం కల్పించేందుకు మండల సమాఖ్యలు బ్యాంకులకు రైతులకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినేటర్ సుబ్బారావు, బ్యాంకు లింకేజీ డీపీఎం లక్ష్మణాచారి, ఎపిఎం సురేష్, నేచురల్ ఫామ్ అసోసియేట్, మాస్టర్ ట్రైనర్, యూనిట్ ఇన్చార్జిలు, కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మోహన్

శిథిలావస్థలో పాత సమితి కార్యాలయాలు

ప్రజాశక్తి - నిజాంపట్నం

బ్రిటిష్ కాలంలో నిర్మించిన కట్టడాలు స్వతంత్రం వచ్చిన తర్వాత సమితి కార్యాలయాలుగా ఉపయోగించారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలకు ఎన్నో సేవలు ఈ భవనాల నుంచి అధికారులు అం దించారు. మండలంలోని పల్లపట్ల గ్రామంలో శిథిలావస్థకు చేరుకు న్న భవనాలు ఒకప్పుడు సమితి కార్యాలయంగా ఒక వెలుగు వెలిగింది. పలపట్ల సమితి కార్యాలయం నుంచి చుట్టుపక్కల 50 కిలోమీటర్ల నుంచి ప్రజలకు వచ్చి ప్రభుత్వ సేవలు పొందారు. సమితి వ్యవస్థ రద్దయిన తర్వాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఏర్పాటు చేశారు. కొన్ని సంవత్సరాలు విద్యార్థులకు చదువుల కేంద్రంగా సేవలు అందించింది. అనంతరం నిజాంపట్నంలో గురుకుల పాఠశాలకు శాశ్వత భవనం నిర్మించడంతో పాఠశాలను అక్కడికి మార్చారు. ఆ తర్వాత భవనం ఆలన పాలన లేక శిథిలావస్థకు చేరింది. శిథిల వ్యవస్థకు చేరిన భవనాలను తొలగించి మార్కెట్ యార్డుకు సంబంధించిన గోడౌన్స్ నిర్మించి చుట్టుపక్కల ప్రజలకు ఉపాధి కల్పిస్తారని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ భవనాలకు ఉన్న ఖరీదైన టేకు చెక్కలు, దూలాలు, మండిగాలు, కిటికీ సంబంధించిన సామాగ్రి దొంగల పాలైంది. అలాంటి సమితి కార్యాలయాలు ప్రస్తుతం శిథిల వ్యవస్థలో ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడంతో రేపల్లె నుండి నిజాంపట్నం వెళ్తున్న ప్రధాన రహదారి పక్కన అల్లరి మూకల అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతున్నాయి.

అసాంఘిక పనులకు వేదికగా పాత కార్యాలయం

ఇసుక రీచ్‌ల పరిశీలన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఇసుక అక్రమ రవాణాపై పది రోజుల క్రితం మాజీ మంత్రి, టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు మంగళగిరి టిడిపి కార్యాలయం లో విలేకరుల సమావేశంలో ఇసుక దోపిడీపై ఆధారాలతో విమర్శలు చేశారు. దీంతో ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో కృష్ణానది పరివాహ ప్రాంతాల్లోని గాజులంక, జువ్వలపాలెం, చిలుమూరు, ఓలేరు, కాకుల డొంక వంటి ప్రాంతాల్లో కలెక్టర్, ఎస్పీలతో కలిసి పరిశీలించారు. అక్రమం గా ఇసుకను తరలిస్తున్న వైనాన్ని గుర్తించారు. ఇసుక రీచ్‌లలోకి ట్రాక్టర్లు, లారీలు, ట్రైరు బండ్లు వెళ్లడానికి వీలులేని విధంగా చేయాలని ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు భట్టిప్రోలు తహశీల్దారు ఐ మునిలక్ష్మి ఓలేరు, కాకులడంక రీచ్ల వద్ద అడ్డుగా గుంటలు చేశారు. ఈనెల 20నుండి 3షిఫ్టులుగా సిబ్బందిని కాపలా ఉంచారు. రేపల్లె ఆర్డీఓ హేలా షారోన్ నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు.

ఓలేరు ఇసుక రీచ్లో ఆర్డీఓ, తహశీల్దారు

బాలికలకు అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్ ధనలక్ష్మి

రుతుక్రమంపై అవగాహన

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రుతుక్రమం గురించి ఆడపిల్లలు అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి అన్నారు. ఆ సమయంలో సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని గొల్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఇ నందు కిశోర బాలికలకు నెలసరి సమయంలో పాటించాల్సిన పరిశుభ్రత, పద్ధతులు, తీసుకోవాల్సిన ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఆడపిల్లలు నెలసరి సమయంలో ఐరన్, ప్రోటీన్ కలిగిన ఆహారం తీసుకోవాలని చెప్పారు. మంచినీరు సమృద్ధిగా తాగాలని అన్నారు. పరి శుభ్రమైన లోదుస్తులు ధరించి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పారు. అనంతరం బాలికల సందేహాలు, అపోహలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెల్ఫేర్ సెక్రెటరీ పి సురేష్

చదువుతోనే ఉన్నతమైన జీవితం

ప్రజాశక్తి - చీరాల

బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని అక్కయ్యపాలెం సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీ పి సురేష్ తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు చదువు ద్వారానే ఉన్నత మైన జీవితం ఇవ్వగలమని చెప్పారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సిఇసి కాలేజ్ సమీపంలోని జంగిలి కోటేశ్వరరావు కాలనీలో డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ భగవాన్ దాస్ అధ్యక్షతన విద్యా చైతన్య సదస్సు నిర్వహించారు. సమావేశంలో సురేష్ మాట్లాడుతూ చదువు ద్వారానే సమాజంలో గౌరవం వస్తుందని చెప్పారు. మంచి చదువులు చదువుకొని ఉద్యోగ అవకాశాలు పొంద వచ్చని అన్నారు. కార్యక్రమంలో సుంద రమ్మ, వెంకన్న, ఓఎల్సి టీచర్ లీల ప్రసాద్ పాల్గొన్నారు.

ఐదో తరగతి ప్రవేశాలకు ఆహ్వానం

ప్రజాశక్తి - నిజాంపట్నం

స్థానిక మహాత్మా జ్యోతి బాపూలే బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలో 2024 - 25 విద్యా సంవత్సరానికి ఇంగ్లీష్ మీడియం నందు 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వై నాగమల్లేశ్వ రరావు మంగళవారం తెలిపారు. 4వ తరగతి పాసైన విద్యార్థులు అర్హులని చెప్పారు. మౌఖిక పరీక్షలు నిర్వహించి అర్హులైన విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. విద్యార్థులకు తప్పనిసరిగా కుల ధ్రువీకరణ పత్రం ఉండాలని తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.1లక్షకు మించకూడదని అన్నారు. అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుండెపోటుతో రేషన్ డీలర్ మృతి

ప్రజాశక్తి - యద్దనపూడి

యద్దనపూడి గ్రామానికి చెందిన డీలర్ వంకాయల వెంకట శివ నాగ ప్రసాదు (48) మంగళవారం గుండె పోటుతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. గుండె పోటు రావడంతో గ్రామంలోని డాక్టర్ గెరటాలు వద్దకు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. వాసవి క్లబ్ సభ్యులు ఎం రాంబాబు, హనుమంతరావు, శ్రీనివాసరావు, చందు తదితరులు నివాళులు అర్పించారు.

మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ సురేష్‌కుమార్

ఒంగోలు వైద్య కళాశాలలో

క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ గైనకాలజిస్టులు, డెంటల్ డాక్టర్స్‌కు మూడు రోజుల జిల్లా స్థాయి క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణను ఒంగోలు వైద్య కళాశాలలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.ఏడుకొండలరావు మాట్లాడుతూ ఆహార అలవాట్లు, వ్యక్తిగత అలవాట్ల వల్ల క్యాన్సర్ బారిన పడటానికి అవకాశం వుందని పేర్కొన్నారు. డిఎంహెచ్ఒ డాక్టర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని వైద్యసిబ్బంది పూర్తి స్థాయిలో శిక్షణ పొందేలా చూస్తామని, కింద స్థాయి వైద్య సిబ్బంది అందరూ ఈ శిక్షణలో పాల్గొనేలా చూస్తానని చెప్పారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ మూర్తి మాట్లాడుతూ జిల్లాలో క్యాన్సర్‌కి సంబంధించిన పూర్తి డేటా ఇప్పటివరకు లేదని, ఈ స్క్రీనింగ్ శిక్షణ వల్ల డేటా పూర్తిస్థాయిలో లభ్యమవుతుందని తెలిపారు. ఇది అనేక పరిశోధనలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గాదేవి మాట్లాడుతూ వైద్యులు క్యాన్సర్ విభాగంలో పూర్తి స్థాయి శిక్షణను ఎప్పటికప్పుడు తెలుసుకొని ఉండటం మంచి పరిణామమన్నారు. డాక్టర్ తిరుమల రావు మాట్లాడుతూ జిల్లాలో ఉండే డాక్టర్స్‌కు, యమ.యల్.హెచ్.పి.లు మరియు ఏ.యన్.యమ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ గైనకాలజిస్టులు మరియు డెంటల్ డాక్టర్స్‌కు ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ భగీరథి, డెంటల్ డిపార్ట్మెంట్ హెచ్ఒడి డాక్టర్ కిరణ్, అంకాలజిస్ట్ డాక్టర్ కిషన్ పాల్గొన్నారు.

ఏజెంట్ల సంక్షేమానికి చర్యలు చేపట్టాలి

ఎల్ఐసిఏఒఐ నెల్లూరు డివిజన్ అధ్యక్షులు శివయ్య డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సంస్థకు, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమం కోసం ప్రభుత్వం, ఆ సంస్థ తగిన చర్యలు తీసుకోవాలని ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఏఒఐ) నెల్లూరు డివిజన్ అధ్యక్షులు బెజవాడ శివయ్య డిమాండ్ చేశారు. ఒంగోలు ఎల్ఐసి కార్యాలయంలో ఒంగోలు బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశం మంగళవారంయూనియన్ బ్రాంచి అధ్యక్షులు మేడిద వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శివయ్య మాట్లాడుతూ ఏజెంట్ల సంక్షేమం కోసం సంస్థ, ప్రభుత్వం తీసుకునే చర్యలు నామ మాత్రంగానే ఉన్నాయన్నారు. కేరళ ప్రభుత్వం అమలు చేస్తున్న విధంగా పెన్షన్ మాదిరిగా దేశవ్యాప్తంగా పెన్షన్ అమలు చేయాలన్నారు. యూనియన్ సీనియర్ నాయకులు కె.బాలచంద్రం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గత 20 సంవత్సరాల నుండి యూనియన్ నిర్వహించిన పోరాటాల ఫలితంగా మెడిక్లెయిమ్, గ్రూప్ ఇన్సూరెన్స్, గ్రాట్యూటీ వంటి సౌకర్యాలను సాధించుకోగలిగామన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రొఫెషనల్ టాక్స్ రద్దు, కమిషన్ తగ్గించే ప్రయత్నాలు, పాలసీ ప్రీమియంపై జిఎస్‌టి రద్దు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్‌డి. రెహమాన్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యదర్శి వై.ప్రసాద్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎ.ఫణి, పి.చైతన్య ప్రసంగించారు. సమావేశంలో ఏఒఐ జిల్లా అధ్యక్షులు రామకోటిరెడ్డి, యూనియన్ నాయకులు పి.మహేష్, సిహెచ్ వి సుబ్బారెడ్డి, ఎన్ బసవయ్య, సిహెచ్ నరసింహారావు, ఎం సుబ్బారావు, కె.వెంకటేశ్వర్లు, ఆర్ శ్రీనివాసరావు, ఎం..పురుషోత్తం, కె.ప్రసాద్, పి సుబ్బారావు, శ్రీనివాసరావు, బి. వెంకట్రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శివయ్య

తాగునీటి సమస్యపై దృష్టి పెట్టాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో నెలకొని ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఇంజనీర్లు దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం జస్వంతరావు ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో మంగళవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలో తాగునీటి సరఫరా విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య మీద ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, వెంటనే ఆ ఫిర్యాదులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన చోట ట్యాంకర్ల సంఖ్యను పెంచాలని సూచించారు. సమావేశంలో కార్పొరేషన్ ఇంజనీర్ రహమత్ జానీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గణపతి, పద్మజ, రఘురాం, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ ఎం.జస్వంతరావు

ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి

కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమర్ధంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులు, సిబ్బందిపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమం స్థానిక ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో మంగళవారం జరిగింది. జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ పిపిటి ద్వారా అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇచ్చారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో సమస్యలు ఉత్పన్నగాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ చెప్పారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్ ఓ లు పాల్గొన్నారు.

మెళకువలు నేర్పిస్తున్న రాము

సమ్మర్ క్యాంపులో గణితంలో మెళకువలు..

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపులో 4వ రోజున ఫన్నీ మ్యాథ్స్ క్లాసును ఆకృతి అకాడమీ రాము బోధించారు. గణితం అంటే భయపడే పిల్లల మెదడులో నుంచి భయాన్ని పోగొట్టే విధంగా సులభమైన పద్ధతిలో గణితం నేర్చుకోవడం, గణితం పట్ల ఆసక్తి పెరిగేలా మెమరీ గేమ్స్ ఆడించారు. అనంతరం టి.జ్యోతి మ్యాథ్స్ ట్రిక్స్, పజిల్స్, కథలు నేర్పారు. ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి యస్.ఇంద్రజ్యోతి ఆటా,పాట నేర్పించారు. నిర్వాహకులు వినోద్ పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని

రూ.10 లక్షలు తీసుకున్నారు..

- అడిగితే బెదిరింపులు - మీడియాతో బాధితురాలు సంధ్య ఆవేదన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తన భర్తకు స్కూల్లో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తానని తన వద్ద నుండి రూ.10 లక్షలు తీసుకొని కనిగిరి మండలం, కంచనవారిపల్లి గ్రామం జెడ్పీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు చింతా విజయభాస్కర్ రెడ్డి మోసం చేశారని, అతనిపై చర్యలు తీసుకోవాలని బాధితు రాలు ఎం.సంధ్య డిమాండ్ చేశా రు. ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంగళవారం నగరంలోని ఎంసిఏ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంధ్య పూర్తి వివరాలను తెలియజేశారు. తాము విఐపి రోడ్డులో ఉంటామని, భర్త సాయి కుమార్ ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తమ ఇంటి పక్కనే ఉన్న రమణమ్మ ఇంటికి హెడ్మాస్టర్ చింతా విజయభాస్కర్‌రెడ్డి వస్తూ పోతుండేవారని, ఈ క్రమంలో తమకు పరిచయం ఏర్పడిందన్నారు. తన భర్తకు స్కూల్‌లో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తానని విజయ భాస్కర్‌రెడ్డి నమ్మబలికారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి హెడ్మాస్టర్‌కు రూ.10 లక్షలు ఇచ్చామన్నారు. కాలం గడిచేకొద్దీ తాము మోసపోయామని గ్రహించి, హెడ్ మాస్టర్ను నిలదీయగా.. డబ్బులు ఇవ్వనని, మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండి అంటూ బెదిరింపులకు దిగారన్నారు. పసుపుగల్లు మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి హెడ్ మాస్టర్‌కు వత్తాసు పలుకుతూ తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు. హెడ్ మాస్టర్ చింత విజయభాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డితో తమకు ప్రాణ హాని ఉందని, ఏమి జరిగినా వారిద్దరిదే బాధ్యతని తెలిపారు. తమ డబ్బులు తమకు ఇప్పించాలని పోలీసు ఉన్నతాధికారులకు బాధితురాలు సంధ్య విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న సంధ్య

అభ్యర్థులకు ఇబ్బందుల్లేకుండా చూడండి..

కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఓట్ల లెక్కింపును పరిశీలించడానికి వచ్చే అభ్యర్థులు, వారి తరపు ఏజెంట్లకు సీటింగ్, బ్యారికేడ్లు, సైన్ బోర్డుల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా స్పష్టత ఉండేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రమైన ఒంగోలు శివారులోని రైజ్ ఇంజనీరింగ్ కాలేజీని జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ తో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్స్‌కు వేసిన తాళాలు, సీలును వారు పరిశీలించారు. కౌంటింగ్ హాలుల్లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాంగణం మొత్తాన్ని సిసి టివిల ద్వారా పర్యవేక్షిస్తున్న కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. కాగా భద్రతాపరంగా చేస్తున్న ఏర్పాట్లు, తనిఖీలు, పార్కింగ్ తదితర విషయాలను ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ వివరించారు. పోలీసు సిబ్బందికి ఎస్‌పి పలు సూచనలు చేశారు.

నాటికల్లో సందేశాన్ని ఆచరించాలి

- ప్రజాకళాకారులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న)
- ఆకట్టుకుంటున్న నాటికల పోటీలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

నాటికల్లో సందేశాన్ని అందరూ ఆచరించాలని ఏపీ ప్రజాకళాకారులు నల్లూరి వెంకటేశ్వర్లు(అన్న) సూచించారు. శ్రీకారం రోటరీ కళాపరిషత్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలు రెండో రోజు ఆసక్తిగా సాగాయి. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న నల్లూరి వెంకటేశ్వర్లు, ప్రముఖ నాటక రచయిత, దర్శకులు డాక్టర్ పాటిబండ్ల ఆనందరావు, పరిషత్తుల సమాఖ్య వేదిక అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు మాట్లాడారు. ప్రజలు ఎక్కువగా ఆదరిస్తున్న సినిమా, టీవీ సీరియళ్లలో కేవలం నటన మాత్రమే ఉంటుందని, నిజ జీవితంలో జరిగే వాస్తవాలను కళ్లకు కట్టినట్లుగా చూపడం ఒక్క నాటికల్లోనే సాధ్యపడుతుందన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని గ్రామీణ ప్రాంతంలో శ్రీకారం రోటరీ కళాపరిషత్ ద్వారా సమాజంలో సామాజిక బాధ్యతను పెంపొందించడానికి రాష్ట్ర స్థాయి నాటికల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఎఫర్ట్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాష్టి మోహనరావు మాట్లాడుతూ కళను ఆయుధంగా చేసుకొని సామాజిక ఇతివృత్తంతో ప్రజలకు అవగాహన కల్పించి సమాజంలో సామాజిక బాధ్యత పెంపొందించాలన్న లక్ష్యంతో 13 సంవత్సరాలుగా నాటికల పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వీక్షకులు నాటికల్లో ఉన్న నీతి సందేశాలను గ్రహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం మార్టూరు శ్రీకారం రోటరీ కళా పరిషత్ సమర్పణలో నాయిడు గోపి దర్శకత్వంలో జాష్టి వెంకట మోహనరావు రచించిన రైతుభారతం నాటికను ముందుగా ప్రదర్శించారు. ఈ నాటికలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నటీనటులు ప్రదర్శించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది. అనంతరం పొన్నూరు రసఝరిసమర్పణలో వైఎస్ కృష్ణేశ్వరరావు దర్శకత్వంలో వై.భాస్కరరావు రచించిన కాపలా నాటిక నేటి సమాజంలో ఎన్ని భద్రతా చర్యలు చేపట్టిన జరగకూడని నేరాలు, ఘోరాలు జరుగుతున్న పరిస్థితుల నుండి ప్రపంచాన్ని కాపాడుకోవటానికి మనిషి ఏ విధంగా కాపలా ఉండాలనే సందేశంతో ప్రదర్శించిన నాటిక ప్రతి ఒక్కరినీ ఆలోచింపచేసింది. అనంతరం హైద్రాబాద్ కళాంజలి సమర్పణలో కొల్లా రాధాకృష్ణ దర్శకత్వంలో కంచర్ల సూర్యప్రకాశ్ రచించిన రైతే రాజు, మైత్రి కళానిలయం విజయవాడ సమర్పణలో టివి పురుషోత్తం దర్శకత్వంలో మాడుగుల రామకష్ణ రచించిన బంధం నాటికలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రముఖ నటులు,దర్శకులు నాయుడు గోపి, దమయంతి దంపతులను శ్రీకారం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, జాష్టి అనురాధ, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లూరి సాంబశివరావు, మద్దుమాల కోటేశ్వరరావు, రోటరీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రోటరీ మాజీ అధ్యక్షులు రావి అంకమ్మచౌదరి, బసవరాములు, షేక్ ఖాజా హుస్సేన్, జాస్తి సాంబశివరావు, ఈశ్వర ప్రసాద్, చెరుకూరి అంజిబాబు, కొయ్యలమూడి హనుమంతరావు పాల్గొన్నారు.

'బంధం' నాటికలోని ఓ దృశ్యం

నేడు ప్రదర్శించే నాటికలు ఇవే..

బుధవారం రాత్రి గుంటూరు అభినయ సమర్పణలో ఎన్ రవీంద్రారెడ్డి దర్శకత్వంలో స్నిగ్ధ రచించిన ఇంద్రప్రస్థం,చైతన్య కళాభారతి, కరీంనగర్ సమర్పణలో మంచాల రమేష్ దర్శకత్వంలో పి శివరాం రచించిన చీకటిపువ్వు,కొలకలూరు శ్రీ సాయి ఆర్ట్స్ సమర్పణలో గోపరాజు విజయ్ దర్శకత్వంలో స్నిగ్ధ రచించిన కౌసల్య.. సుప్రజారామ, వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ ఎన్టీఆర్ జిల్లా వెలగలేరు సమర్పణలో పోలుదాసు శ్రీనివాస్ రచించి.. దర్శకత్వం వహించిన రాత.. నాటికలు ప్రదర్శించనున్నారు.